ఆంధ్రజ్యోతి

20

సంగారెడ్డి

ఆదివారం 27 ఆగస్టు 2017



- భారీ వర్షాలతో పొంగిన వాగులు
- ప్రాజెక్టుల్లోకి చేరిన వరద నీరు
- కొట్టుకుపోయిన డైవర్షన్ రోడ్లు
- స్తంభించిన రాకపోకలు
- గోడ కూలి ఐదు పశువులు మృతి
- పౌర జీవనానికి అంతరాయం



పూర్తిగా నిండిన నల్లవాగు ప్రాజెక్టు

ప్రాజెక్టులకు జలకళ

జిల్లావ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లాయి. భారీగా వరదనీరు ప్రాజెక్టుల్లో చేరింది. నారింజవాగు, నల్లవాగు, సింగూరు ప్రాజెక్టులు కళకళలాడుతున్నాయి. అమీన్‌పూర్, రామచంద్రాపురంలో అత్యధికంగా 10.02 సెం.మీ. వర్షం కురియగా, అత్యల్పంగా కంగ్టి మండలంలో 2.64 సెం.మీ. వర్షపాతం నమోదయింది. భారీ వానలకు పలు రోడ్లు కొట్టుకుపోయాయి. గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పత్తి, పెసర తదితర పంటల్లో నీరు చేరడంతో దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు గోడ కూలి ఐదు పశువులు మృతి చెందాయి. జిల్లాలో శనివారం ఒక్కరోజే 5.37 సెం.మీ. సగటు వర్షపాతం నమోదయింది.

5లో..



పటాన్‌చెరు శివారులో పొంగిపొర్లిన పెద్దవాగు



సంగారెడ్డి శివారు శ్రీవైకుంఠపురంలో ఆవు పేడతో తయారుచేసిన 18 అడుగుల వినాయక విగ్రహం

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా!

- గణేశుడి నామస్మరణతో మార్మోగిన పల్లెలు, పట్టణాలు
- భక్తి శ్రద్ధలతో వినాయకుడికి పూజలు
- విఘ్నాలను తొలగించి, దీవించాలని వేడుకోలు

లోపలి పేజీల్లో...

మంచం పట్టిన తండా

- అతిసార సోకి 100మందికి అస్వస్థత
- కలుషిత నీటిని తాగడమే కారణం
- తండాలో పడకేసిన పారిశుధ్యం
- భయాందోళనలో గిరిజనులు

3

మండలంలోని గొటిగార్‌పల్లి పంచాయతీ పరిధిలోని సిద్ధాపూర్ తండా మంచం పట్టింది. అతిసార విజృంభించడంతో ఏకంగా 100మంది అస్వస్థతకు గురయ్యారు. కలుషిత నీటిని తాగడంతోనే అతిసార సోకినట్టు తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తండాలో నిర్మించిన ట్యాంకును ఇప్పటివరకు శుభ్రపరచలేదు. పైగా పైపులైన్ల లీకేజీలతో తాగునీరు కలుషితమయింది. దీనికి తోడనట్టు రోడ్లపైనే మురుగు నిలవడంతో దోమలకు అవాలసాలయ్యాయి.



సిద్ధాపూర్‌తండాలోని ప్రాథమిక పాఠశాలలో చికిత్స పొందుతున్న గిరిజనులు

5 లో

కోటి బతుకమ్మ చీరల పంపిణీ

- 18 ఏళ్లు నిండిన మహిళలందరికీ...
- గ్రామాల వారీగా కార్యాచరణ
- రేషన్ షాపుల ఆధారంగా జాబితా
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదేశం



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్



ఆటోలోంచి మృతదేహాలను తీస్తున్న స్థానికులు

బస్సు- ఆటో ఢీకొనడంతో ఘటన

పండుగ పూట జోగిపేటలో విషాదం

3 లో

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

ఇంటర్వ్యూ



విశ్వమానవ అభివృద్ధికి

చిన్మయ మిషన్ కృషి

● యజ్ఞానందస్వామి, చిన్మయ మిషన్ ఉపాసకుడు

జగదేవ్‌పూర్: విశ్వమానవ అభివృద్ధికి చిన్మయ మిషన్ కృషి చేస్తోందని చిన్మయ మిషన్ ఉపాసకుడు యజ్ఞానందస్వామి పేర్కొన్నారు. చిన్మయ మిషన్ కార్యక్రమాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

చిన్మయ మిషన్ చేపట్టే కార్యక్రమాలు ఏమిటి ?

సనాతన జ్ఞానాన్ని ఇప్పటి టెక్నాలజీతో సమన్వయం చేసి వ్యక్తుల్లో ఉన్న సమగ్రత తెలివిని బయటకు తీసేందకు ప్రయత్నం చేస్తాం. అలాగే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దుతాం.

మీ ప్రకారం ఆధ్యాత్మిక సాధన అంటే ఏమిటి ?

ఆధ్యాత్మిక సాధన అనేది ప్రతి మనిషి తన నిత్య జీవితంలో చేసే పని దీక్షతో చేయడమే. ఏ రంగంలో ఉన్నవారైనా అక్కడ అంకిత భావంతో పనిచేసి సమష్టి అభివృద్ధికి కృషి చేస్తే సంస్థ పురోగతితో పాటు సమాజాభివృద్ధి సాగుతుంది.

చిన్మయ మిషన్ ద్వారా విద్యాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటి ?

చిన్మయ మిషన్ ద్వారా ఎల్‌కేజీ నుంచి యూనివర్సిటీ వరకు విద్యా సంస్థలున్నాయి. వంద చిన్మయ విద్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, మ్యూజిక్ సెంటర్లు, గురకులాలతో పాటు సివిల్ సర్వీస్ ట్రైనింగ్ సెంటర్లు, యూనివర్సిటీలు కూడా నడిపిస్తున్నాం.

మహిళల అభివృద్ధికి మీ ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు ?

మహిళల కోసం దేవీ గ్రూపులు ఏర్పాటు చేస్తున్నాం. వాటి ద్వారా మహిళల అభివృద్ధికి తోడ్పడుతున్నాం. అలాగే బాలవిహార్, యువకేంద్రాలు, పెద్దలకు సత్సంగాలను నిర్వహిస్తున్నాం.

చిన్మయ మిషన్ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి ?

ఈ కేంద్రాలు దేశవ్యాప్తంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో జగదేవ్‌పూర్, సిద్దిపేటతో పాటు పది కేంద్రాలున్నాయి. హైదరాబాద్‌లో మరో పది కేంద్రాలున్నాయి. వీటి ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంచడానికి పాటుపడుతున్నాం. అందరి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం.

మొక్కజొన్న కంకుల సీజన్ వచ్చిందంటే చాలు పిల్లలకు పెద్దలకు ఎంతో సంతోషం. ఇంట్లో ఎన్ని పిండి వంటకాలు ఉన్నప్పటికీ మొక్కజొన్న కంకులు తింటే వచ్చే మజానే వేరు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో మొక్కజొన్నలు కోతకు వచ్చేవి. కానీ ఈ సంవత్సరం ముందస్తుగా వచ్చిన వర్షాలతో ఆగస్టులోనే కంకులు చేతికొచ్చాయి. దీంతో ప్రజలు ప్రతిచోట వీటిని ఆనందంగా తింటున్నారు. రుచితో పాటు ఎన్నో పోషకవిలువలు కలిగిన మొక్కజొన్నలపై ప్రత్యేక కథనం.


హుస్నాబాద్‌లో మొక్కజొన్న కంకులను విక్రయిస్తున్న వ్యాపారులు

- గ్రామాల్లో ప్రారంభమైన మొక్కజొన్న కంకుల విక్రయాలు
- ఆరోగ్యానికి ఎంతో మేలు
- మార్కెట్‌లో మంచి డిమాండ్
- తినడానికి ఆసక్తి చూపుతున్న పట్టణవాసులు

మొక్కజొన్నలో..

పోషకాలు మిన్న





హుస్నాబాద్ టౌన్ : మొక్కజొన్న కంకులకు ప్రస్తుతం మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. హుస్నాబాద్ పట్టణంలోని కొందరు వ్యాపారులు గ్రామాల్లోని రైతుల వద్దకు వెళ్లి ఎకరం మొక్కజొన్న కంకులను రూ.20 వేల నుంచి రూ. 30 వేల మధ్యన కొంటున్నారు. కంకులు కోసుకొచ్చి హుస్నాబాద్ పట్టణంలో విక్రయిస్తున్నారు. పట్టణానికి చెందిన మారుపాక తిరుపతి, గందె బాలయ్య, మారుపాక కనుకయ్య, అసరవేని శ్రీనివాస్, అసరవేణి చిరంజీవి, చొప్పరి సందిప్ తదితరులు ఇలాగే కంకుల వ్యాపారం సాగిస్తున్నారు. పట్టణ వాసులు కంకులను కొనుగోలు చేసుకుని పిండి వంటలను తయారు చేసుకుంటున్నారు. ఇక మరికొందరు చిన్న వ్యాపారులు పట్టణంలోకి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు కంకులను బొగ్గులపై కాల్చి వేడివేడిగా అందిస్తున్నారు. వీటికీ మంచి డిమాండ్ ఉంది.

మొక్కజొన్నతో ఎన్నో ప్రయోజనాలు

- మొక్కజొన్న బలమైన ఆహార పదార్థం. వీటి గింజలను పచ్చిగా గాని కాల్చుకుని లేదా ఉడుకబెట్టుకొని తిన్నా ఎన్నో ప్రయోజనాలున్నాయి.
- మొక్కజొన్నతో గింజలతో పేలాలు, పాప్‌కార్న్‌ఫ్లేక్స్ తయారు చేస్తారు. లేత బేబికార్న్ జొన్నకంకులు కూరగా వండుకుంటారు. మొక్కజొన్న పిండితో రొట్టెలు చేసుకోవొచ్చు. మొక్కజొన్న గింజలనుంచి నూనె తీస్తారు. మొక్కజొన్నలను పశువుల దాణ, కోళ్ల దాణాగా కూడా ఉపయోగిస్తారు. బేకింగ్ పౌడర్ల తయారీలో వాడే పిండి పదార్థం రూపంలోను, అనేక రకాల మందుల తయారీల్లోనూ మొక్కజొన్నలను వాడుతుంటారు. విస్కీ తయారీలోనూ వీటిని ఉపయోగిస్తారు. ఇంకా అనేక పారిశ్రామిక ఉత్పత్తుల్లో కూడా మొక్కజొన్న ఉపయోగిస్తుంటారు.
- ఆరోగ్యానికి మొక్కజొన్నలు ఎంతో ఉపయోగపడతాయి. మొక్కజొన్న వేర్లు కాండం నుంచి తీసిన కషాయం ఆరోగ్యానికి ఎంతో మంచిది. కండి చుట్టు ఉన్న మృదువైన దారాల నుంచి తీసిన కషాయం మధు మేహానికి చాలా మంచిది. ఒకప్పుడు కేవలం మొక్కజొన్న కండిలను కాల్చుకు తినేవారు. వాటి ఉపయోగం పెరగడం వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మొక్కజొన్న ఉత్పత్తి బాగా పెరిగింది. అందుకే ప్రస్తుతం అత్యధికంగా పండే పంటల్లో మొక్కజొన్న నాల్గో స్థానంలో నిలిచింది. డిమాండ్ పెరగడంతో రైతులు కూడా ఎక్కువగా పండిస్తున్నారు.

ఔషధ గుణాలూ మెండు

మొక్కజొన్న లవణాలు విటమిన్లు ఇన్సులిన్ మీద ప్రభావం చూపుతాయి. మధుమేహం ఉన్న వారు వీటిని తినడం మంచిది. రక్తలేమిని తగ్గిస్తూ రక్తం పెరగడానికి దోహదపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్దకం రాదు. చిన్న పేగుల పనితీరును క్రమబద్ధం చేస్తుంది. కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. మూత్రపిండాల పనితీరును అభివృద్ధి చేస్తుంది.

మొక్కజొన్నలో ఉండే పోషక విలువలు

పిండి పదార్థాలు	19 గ్రాములు
చక్కెర	3.2 గ్రాములు
పీచు పదార్థాలు	2.7 గ్రాములు
కొవ్వు పదార్థాలు	1.2 గ్రాములు
మాంసకృత్తులు	3.2 గ్రాములు
విటమిన్ ఎ	10.మైక్రో గ్రాం.1 శాతం
థయామీన్ (విటమిన్ బీ1)	0.2 మిల్లీగ్రాం 15 శాతం
నీయాసిన్ (విటమిన్ బీ3)	1.7 మిల్లీ గ్రాం 11శాతం



కార్మికులకు ఈఎస్ఐ వైద్యం దూరం

ఉద్యోగపర్వం

● వరప్రసాద్‌రెడ్డి, టీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు



మండల పారిశ్రామిక కార్మికులు, వారి కుటుంబాలకు ఈఎస్ఐ వైద్యం అందని ద్రాక్షలా మారింది. జిన్నారం మండలంలో మూడు వందలపైగా పరిశ్రమలు, 65వేల మంది కార్మికులున్నారు. వీరిలో 80శాతం మందికి మాత్రమే ఈఎస్ఐ సౌకర్యం ఉంది. నిత్యం వైద్యం కోసం కార్మికులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. పారిశ్రామిక వాడల్లో ఎక్కడా చికిత్స కేంద్రం లేకపోవడం బాధాకరం. గతంలో ఉన్న స్థానిక కేంద్రాన్ని ఇతర ప్రాంతానికి మార్చారు. కాగా బొల్లారంలో ఈఎస్ఐ కోసం స్థలం అందుబాటులో ఉంది. కేంద్ర మంత్రి దత్తాత్రేయ స్పందించి స్థానికంగా చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఇందు కోసం త్వరలో మంత్రిని కలవడానికి వెళ్తున్నాం.

\- జిన్నారం

పూజలకు భాద్రపదం ఎంతో మంచిది

భక్తి

● చెప్పెల హరినాథశర్మ, మర్పడగ క్షేత్ర వ్యవస్థాపకుడు

శ్రావణ మాసం వెళ్లి భాద్రపదం వచ్చింది. భాద్రపదం దేవతా పూజలకు పితృ దేవతల పూజలకు ఎంతో మంచిది. భాద్రపదం చాంద్రమాసం ప్రకారం ఆరో నెల. ఈ మాసంలోని పూర్ణిమ తిథి రోజు చంద్రుడు పూర్వ భాద్ర నక్షత్ర సమీపంలోగాని, ఉత్తరభాద్ర నక్షత్ర సమీపంలోగాని ఉండడం వల్ల ఈ మాసానికి భాద్రపద మాసం అనే పేరు వచ్చింది. ఈ మాసం వర్ష రుతువులో రెండో నెల. భాద్రపద మాసంలోని శుక్ల పక్షం దేవత పూజలకు ప్రత్యేకం. కాగా కృష్ణపక్షం పితృ దేవతల ఆరాధనలకు అత్యంత ప్రీతికరమైన కాలంగా పురాణాలు చెబుతున్నాయి. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కొరకు మహావిష్ణువు దశావ తారాలు ధరించినట్లు అందరికి తెలిసిన విషయమే. దశావతారాల్లో మూడో అవతారమైన వరాహ అవతారాన్ని ఐదోవదైన వామనావతారాన్ని ఈ మాసంలోనే శ్రీమన్నారాయణుడు ధరించి దుష్ట శిక్షణ గావించారు. అందుకే ఈ మాసంలోనే దశావతర వ్రతం చేయాలనేది శాస్త్ర వచనం. ఈ మాసంలో మహిళలు పలు వ్రతాలు పాటిస్తే మంచి ఫలితం ఉంటుంది. భాద్రపద శుక్లపక్షం తదియ రోజు హరితాళిక వ్రతం లేదా సువర్ణ గౌరీ వ్రతం చేయాలి. శివ పార్వతులను పూజించి పదహారు కుడుములు నైవేద్యంగా సమర్పించాలి. ఉండ్రాళ్ల తద్ది, వినాయకచవితి, పరివర్తన ఏకాదశి, వామన జయంతి, అనంత చతుర్దశి తదితర పండుగలు ఈ మాసంలోనే వస్తాయి.



\- కొండపాక

నీటి గోతిలో పడి బాలుడి మృతి

మనూరు/నాగల్‌గిద్ద: నీటి గోతిలో పడి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన నాగల్‌గిద్ద మండలం కరస్‌గుత్తి పంచాయతీ పరిధిలోని గంగారాం తండాలో జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటకలోని చింతకిని చెందిన శంకర్‌, అంజనిబాయి కుమారుడు యోగేష్‌తో గంగణ తండాకు బంధువుల వద్దకు వచ్చారు. గురువారం సాయంత్రం ఆట ఆడుకుంటూ యోగేష్‌ (4) నీటి గోతిలో పడి మృతి చెందాడన్నారు. పండగకు బంధువుల వద్దకు వచ్చి బాలుడు మృతి చెందడంతో తండాలో విషాద చాయలు అలుముకున్నాయి.

గోడకూలి నాలుగు పశువులు మృతి


గోడకూలడంతో మృతి చెందిన పశువులు

న్యాల్‌కల్‌: మండల పరిధిలోని మామిడ్గి గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చింతల్‌ చంద్రమ్మ ఇంటి వెనుక గోడ కూలి 3 గేదెలు, ఒక ఆవు మృతి చెందాయి. 2 లేగదూడలకు గాయాలయ్యాయి. వర్షం కురవడం వల్ల గేదెలపై ఇంటి గోడ కూలడంతో పశువులు మృతి చెందగా ఇంట్లో ఉన్న వారు శబ్దం విని బయటకు రావడంతో ప్రాణనష్టం తప్పింది. సుమారు 2లక్షల నష్టం వాటిల్లినట్లు గ్రామస్థులు తెలిపారు. తహసీల్దార్‌ దశరథ్‌సింగ్‌ శనివారం సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామన్నారు.

సిలిండర్‌ పేలి నలుగురికి గాయాలు

జహీరాబాద్‌: వంట గ్యాస్‌ సిలిండర్‌ పేలి నలుగురు గాయాలకు గురైన సంఘటన శుక్రవారం రాత్రి జహీరాబాద్‌ పట్టణంలోని మాణిక్‌ ప్రభు మహల్లాలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం నాగేశ్వర్‌, రాధాదేవి అక్కడ ఓ ఇంట్లో నివాసముంటున్నారు. శుక్రవారం రాత్రి వంట గది లో దేవుడికి దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు సిలిండర్‌ పేలడంతో సునీత, సుమర్‌, నాగేశ్వర్‌, రాధాదేవికి గాయాలయ్యాయి. వీరిని జహీరాబాద్‌ ప్రభుత్వాస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం బీదర్‌ ఆస్పత్రికి తరలించారు.


చికిత్స పొందుతున్న మహిళ

గడ్డపోతారంలో వ్యక్తి అదృశ్యం

జిన్నారం: గడ్డపోతారంలో ఓ వ్యక్తి ఇంట్లోంచి వెళ్లి అదృశ్యమైయ్యాడు. గడ్డపోతారంకు చెందిన రూపేరావు వేణుగోపాల్‌ శుక్రవారం తన ఇంట్లోంచి వెళ్లి తిరిగిరాలేదని కుటుంబసభ్యులు బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వేణుగోపాల్‌ శుక్రవారం ఉదయం ఇంట్లోంచి బయటకు వెళ్లి తన కిరాణ షాపు వద్ద సెల్‌ఫోన్‌, బైక్‌ వదిలి వెళ్లాడని, తిరిగి ఇంటికి రాలేదని ఫిర్యాదులో పేర్కొనగా పోలీసులు కేసు నమోదు చేశారు.

కళాకారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు
మంజూరు చేయాలని మంత్రికి వినతి

గుమ్మడిదల: కళాకారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి కేటీఆర్‌కే బొంతపల్లి జనచైతన్య కళా సంస్థ బృందం విన్నవించింది. శుక్రవారం కొంపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్‌ హాజరు కాగా జనచైతన్య కళా సంస్థ అధినేత వీఎం.ఎల్లయ్య మంత్రిని కలిసినట్లు చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా కళాకారులు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కళాకారులు కూడా పేదరికంలో మగ్గుతున్నారని, అలాంటి కళాకారులకు ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రమేష్‌, యాదగిరి, యాకన్న, రవి, లక్ష్మణ్‌ తదితరులు పాల్గొన్నారు.


మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కళాకారులు

మంచం పట్టిన తండా

- అతిసార సోకి 100 మందికి అస్వస్థత
- కలుషిత నీటిని తాగడమే కారణం
- పడకేసిన పారిశుధ్యం
- భయాందోళనలో గిరిజనులు

కోహీర్‌: గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం అందిస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు వట్టివే అని చెప్పడానికి ఇదే నిదర్శనం. కోహీర్‌ మండలం గొటిగార్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సిద్దాపూర్‌ తండాలో కలుషిత నీటి వల్ల అతిసార వ్యాధి విజృంభించింది. ఏకంగా తండాలోని 100మందికి వ్యాధి సోకింది. తండాలో నిర్మించిన వాటర్‌ ట్యాంక్‌లో ఒక్కసారి కూడా క్లోరినేషన్‌ చేయకపోవడం, తాగునీటి పైపులైన్ల లీకేజీలకు మరమ్మతులు చేయకపోవడం వల్లే వ్యాధి ప్రబలిందని తండావాసులు పేర్కొన్నారు. తండాలోని పలు కాలనీల్లో అపరిశుభ్రంగా మురుగు కాలువలు ఉండడం, ఈగలు, దోమలతో తండా మొత్తం అపరిశుభ్రంగా తయారైంది. 3 రోజులైన గిరిజనులకు సరైన వైద్యం అందకపోవడం వల్ల భయాందోళనకు గురవుతున్నారు. కొంతమంది గిరిజనులు సొంత ఖర్చులతో జహీరాబాద్‌, మల్‌చెల్మ ఆస్పత్రులకు వెళ్లి చికిత్సలు చేయించుకుంటున్నారు. మరికొంత మంది తండాలోని ప్రాథమిక పాఠశాలలోనికి టికీలకు గ్లూకోజ్‌ బాటిళ్లను కట్టి చికిత్సలు చేస్తున్నారు. ఇంకొంతమంది ఎటూవెళ్లలేక ఇళ్లలోనే వ్యాధితో బాధపడుతూ ఉండిపోయారు. వ్యాధిని అదుపులోకి తీసుకువచ్చి వ్యాధి సోకిన వారికి చికిత్సలు అందించాల్సిన వైద్యులు ఒక్కరూ కూడా వెళ్లకపోవడం కేవలం ఇద్దరు నర్సులతోనే చికిత్సలు అందించడమేమిటని తండావాసులు ప్రశ్నిస్తున్నారు. ఏ ఒక్క అధికారి కూడా తమ తండావైపు చూడడం లేదని గిరిజనులు పేర్కొన్నారు.

అపరిశుభ్రంగా మారిన తండా

ఇటీవల కురిసిన వర్షాలకు సరైన రోడ్డు లేక మురుగు కాలువలు లేక తండాలోని పలు కాలనీలు పూర్తిగా అపరిశుభ్రంగా మారి అధ్వాన్నంగా తయారయ్యాయి. మురుగు కాలువల నిర్వాహణ సరిగ్గా లేకపోవడం వల్ల ఈగలు, దోమలతో తండావాసులు రోగాల బారినపడుతున్నారు. వీటికి తోడు అపరిశుభ్రంగా తాగు నీరు మారడం వల్ల అతిసార వ్యాధి తీవ్రస్థాయిగా మారింది.


తండాలో అపరిశుభ్రంగా ఉన్న కాలనీ

మురుగు నీటి మధ్యనే తాగునీటి నల్లా

తండాలోని నల్లాల వద్ద మురుగు నీరు ఉండడం వల్ల పూర్తిగా నీరు కలుషితమై తాగడానికి రాకుండా మారింది. తండాలోని తాగు నీటి ట్యాంక్‌ క్లోరినేషన్‌ చేయకపోవడం తోడు కలుషిత నీరుతో గిరిజనులు రోగాల భారినపడ్డారు. తాగు నీటి పైపులైన్లు లీకేజీలకు మరమ్మతులు చేయకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

స్పందించని అధికారులు

-కిషన్‌ తండావాసి

అతిసార వ్యాధిని అదుపులో చేసే వైద్యులు రాకుండా కేవలం నర్సులతోనే వైద్య చికిత్సలు అందిస్తున్నారు. వ్యాధి సోకిన రోగులకు సరైన చికిత్సలు అందకపోవడం వల్ల అతిసార వ్యాధి అదుపులోకి రావడం లేదు. రోజురోజుకు రోగుల సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మెరుగైన చికిత్సలు అందించాలి.

తండాను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

మండల పరిధిలోని సిద్దాపూర్‌తండాలో అతిసార వ్యాధి సోకిన గిరిజనుల ఆరోగ్య పరిస్థితులను జిల్లా వైద్యాధికారి అడిగి తెలుసుకున్నారు. శనివారం సాయంత్రం ఆయన తండాను సందర్శించి పాఠశాలలో వైద్య చికిత్సలు పొందుతున్న వారిని పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

- బస్సు- ఆటో ఢీకొనడంతో ఘటన
- పండుగ పూట జోగిపేటలో విషాదం

జోగిపేట: పండుగ రోజున జోగిపేటలో విషాదం నెలకొంది. శుక్రవారం బస్సు, ఆటో ఢీ కొనడంతో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. అందోలు మండలంలోని ఎర్రారం గ్రామానికి చెందిన స్నేహితులు రమేశ్‌, ప్రభాకర్‌, పాషా జోగిపేటకు పాషాకు చెందిన ఆటోలో బయలు దేరారు. జోగిపేటలోని వెంకటేశ్వర ఫంక్షన్‌ హాల్‌, వ్యవసాయ శాఖ కార్యాలయం మధ్యలోకి రాగానే హైదరాబాద్‌ నుంచి డెగ్లూరుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న రమేశ్‌(22), డ్రైవర్‌ పాషా(21) అక్కడిక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ప్రభాకర్‌ (22)అనే యువకుడు తీవ్రగాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ పరమేశ్వర్‌గౌడ్‌ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో ప్రభాకర్‌ను సంగారెడ్డిలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. పాషా, రమేష్‌ మృతదేహాలను పోస్ట్‌మార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ పరమేశ్వర్‌గౌడ్‌ తెలిపారు.


ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు

'నాయీబ్రాహ్మణులు ఐక్యతగా ఉండాలి'

గుమ్మడిదల: నాయీబ్రాహ్మణులు అందరూ ఐక్యతగా ఉండి ప్రభుత్వ పథకాలను సాధించుకోవాలని గుమ్మడిదల సర్పంచ్‌ ఇందెల సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన గుమ్మడిదలలో నూతన మండల నాయీబ్రాహ్మణ సంఘం కమిటీ ఏర్పాటు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్‌ ఇందెల సురేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా రాంచంద్‌, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్‌, ఉపాధ్యక్షుడిగా వీరేశం ఎన్నుకున్నట్లు చెప్పారు.

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్‌ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌/డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్‌

PUBLIC NOTICE
PURCHASE OF PLOT
Under the instruction of my client **Mohammed Irfan S/o Late Mohammed Osman** Resident of H.No: 19-3-425/B/5, Jahanuma, Charchaman, Hyderabad have entered into Agreement of Sale with Mohammed Afzal S/o Mohammed Qasim Resident of H.No: 8-21, D.M. Colony, Near Gandhi Statue, Muthangi Village, Patancheru Mandal, SangaReddy District, Telangana who is the Law full Owner of Part of **Plot No.78 & 77 in Sy. No: 466/A2, B, A3, 466/D, 466/E, 466/B, 494A/C, 494/B, 494/D, 494, 466 & 494** total admeasuring area **378 Square Yard** equivalent to **316.05 Square Meter** situated **Sri Mani Sai Estates,** Muthangi Village, Patancheru Mandal, Sanga Reddy District, Telangana and have paid a substantial amount towards advance.
Any person, persons or bank or any other authorities having any claim right or any dispute regarding the above said property may approach the concern Agreement Holder with in a period of **07 days** otherwise the claim will not be entertained.
Sd/- MOHD MUZAFFAR, ADVOCATE
19-3-424/2, Jahanuma, Engine Bowl, Hyderabad. Cell: **9989431752**

PUBLIC NOTICE
The General Public is hereby informed that Sri.Madri Chinna Golla Mallaiah S/o Sangaiah R/o: H.No.1-9 Digwal Village Kohir, Mandal Sangareddy Dist. My Client M/s SHRIRAM CITY UNION FINNACE LTD. Zaheerabad Branch. Medak Dist. with a Requesting to advance of Loan by Mortgaging his Property.
DESCRIPTION AND LOCATION OF THE PROPERTY
All that the Open Plot No.3 in Sy.No.75 , Admeasuring Area 233.33 Sq.yards,situated at Allipur Village, Zaheerabad Mandal Sangareddy Dist. And Bounded by: North: Plot No.21 South:National Highway No.9, East: Plot No.4, West: Plot No.2 of my client if any person./Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (7) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.
Sd/- K. SRINIVAS RAO, Advocate,
Off: 4-7-226/109, Sakethnagar,
Vikarabad, R.R. Dist - 501101, PH: 9246362213.

PUBLIC NOTICE
The General Public is hereby informed that Smt Laxmi W/o Krishna R/o: H.No.1-42 Mahabathpur Village , Raikode Mandal, Sangareddy Dist. My Client M/s SHRIRAM CITY UNION FINNACE LTD. Zaheerabad Branch, Medak Dist. with a requesting to advance of Loan by Mortgaging his Property.
DESCRIPTION AND LOCATION OF THE PROPERTY
Item-I
All that the Open Residential Plot in Sy.No.142/AA ,Admeasuring Area 220 Sq. yards, situated at Raikode Village & Mandal, Sangareddy Dist. And Bounded by: **North:** Sy.No.142/part, **South:** Sy.No. 142/part, **East:** Road, **West:** Sy.No.142/part.
Item-II
All that the Open Residential Plot in Sy.No.142/AB ,Admeasuring Area 66 Sq.yards, situated at Raikode Village & Mandal, Sangareddy Dist. And Bounded by: **North:** Plot of T.Narsimuloo, **South:** House of Eramma, **East:** Road **West:** 10'-00" Wide Road of my client if any person / Institution if having objections, claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (7) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.
Sd/- K. SRINIVAS RAO, Advocate,
Off: 4-7-226/109, Sakethnagar,
Vikarabad, R.R. Dist - 501101,PH: 9246362213.

అవతార గణపతి



జహీరాబాద్ పట్టణంలోని కాణిపాక వినాయకుడు



గుమ్మడిదలలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు



బీరంగూడలో కొలువుదీరిన వినాయకుడు



గుమ్మడిదలలో జైగణేశ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు



కల్హేర్ మండలం బాచేపల్లిలో శివసేన యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన రైతు వినాయకుడు



నాగూర్(కె)లో పూజలందుకుంటున్న గణనాథుడు



పటాన్‌చెరు గౌతంనగర్ వినాయకుడి వద్ద పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు నందీశ్వర్‌గౌడ్, సత్యనారాయణ



నారాయణఖేడ్‌లోని వాసవీనగర్‌లో ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం



సిర్గాపూర్‌లో కొలువు దీరిన గణనాథుడు

ప్రాజెక్టులకు జలకళ

- భారీ వర్షాలతో పొంగిన వాగులు
- ప్రాజెక్టుల్లోకి చేరిన వరద నీరు
- కొట్టుకుపోయిన డైవర్షన్ రోడ్లు
- స్తంభించిన రాకపోకలు
- గోడ కూలి ఐదు పశువులు మృతి
- పౌర జీవనానికి అంతరాయం



లింగాపూర్ ప్రాజెక్టు అలుగు పారుతున్న దృశ్యం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి)

జిల్లాలో శుక్ర, శనివారాల్లో కురిసిన వర్షాలకు వాగులు, వంకలు పొంగిపోర్లాయి. చెరువులు, ప్రాజెక్టు వరద నీరు వచ్చి చేరింది. పలు ప్రాంతాల్లో డైవర్షన్ రోడ్లు కొట్టుకుపోవడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. పౌరజీవనానికి అంతరాయం ఏర్పడింది. పత్తి, పెసర తదితర పంటలు నీట మునగడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. శనివారం ఒక్కరోజే జిల్లా సగటున 5.37 సెంటీమీటర్ల వర్షం కురియగా, అత్యధికంగా రామచంద్రాపురం, అమీన్‌పూర్ మండలాల్లో 10.02 సెం.మీ., అత్యల్పంగా కంగ్టి మండలంలో 2.64 సెం.మీ.గా వర్షపాతం నమోదయింది. జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో 9.52 సెం.మీ. చొప్పున, పటాన్‌చెరు మండలంలో 7.50 సెం.మీ., సంగారెడ్డి, కంది మండలాల్లో 6.70 సెం.మీ. వాన కురిసింది.

సింగూర్‌లోకి వరద నీరు

జిల్లాతోపాటు కర్ణాటక రాష్ట్రంలో కురిసిన వర్షాలకు సింగూరు ప్రాజెక్టుకు వరద నీటి ఉధృతి పెరిగింది. ప్రాజెక్టులోకి శనివారం 10 వేల క్యూసెక్కుల నీరు చేరింది. దీంతో 30 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యమున్న ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం 19.253 టీఎంసీల స్థాయికి నీటి మట్టం చేరింది.

నిండుకుండలా నల్లవాగు

జిల్లాలోని ఏకైక మధ్యతరహా ప్రాజెక్టు నల్లవాగులో నీటి మట్టం పూర్తి సామర్థ్యానికి చేరుకున్నది. ప్రాజెక్టు నిండి అలుగు పారాలంటే 1493 అడుగుల స్థాయికి నీరు రావాల్సి ఉన్నది. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాజెక్టులో నీటి మట్టం 1492.5 అడుగులకు చేరుకున్నది. మరో రెండ్రోజుల పాటు వర్షాలు ఇలాగే కురిస్తే ప్రాజెక్టు అలుగు పారనున్నది.

కొట్టుకుపోయిన డైవర్షన్ రోడ్లు

ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో సిర్గాపూర్-వాసర్ మధ్య నిర్మాణంలోని వంతెన వద్ద మళ్లింపు రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలు స్తంభించాయి. కాంట్రాక్టర్ పనులు సక్రమంగా చేపట్టకపోవడంతోనే తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సింగార్ బొగుడ, వాసర్, సిర్గాపూర్, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే కల్హేర్-మాసాన్ పల్లి గ్రామల మధ్య కూడా నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద మళ్లింపు రోడ్డు కూడా కొట్టుకుపోయింది. ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. సిర్గాపూర్ నుంచి వాసర్ వెళ్లడానికి సింగార్ బొగుడకు చెందిన సంగ్రాం (62) నీటి మడుగులో నుంచి వెళ్తుండగా తెగిన విద్యుత్ తీగలు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ వైద్యశాలకు తరలించారు.

పొంగుతున్న వాగులు, చెరువులు

నారాయణఖేడ్ మండలంలోని గంగాపూర్ ప్రాజెక్టు అలుగు పారింది. తాజగా లింగాపూర్ చెరువు కూడా అలుగుపారుతోంది. కంగ్టి మండలం ఘనాపూర్, తడ్కల్, బాన్సువాడ, చాప్టా, వాసర్ ఊర వాగు, కాకివాగు, దామర్‌గిద్ద చెరువుల్లోకి భారీగా వరద నీరు చేరింది. హత్నూర మండలం నస్తీపూర్ కట్టుకాల్వ పొంగి ప్రవహించడంతో నీళ్లు పెద్ద చెరువులోకి చేరుతున్నాయి. పటాన్‌చెరు మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లాయి. డ్రైనేజీలు పూడుకుపోవడంతో వరద నీటితో రోడ్లు జలమయమయ్యాయి. పట్టణ శివారులోని పెద్దవాగు ఉధృతంగా ప్రవహించడంతో దౌల్తాబాద్ వైపు రాకపోకలు నిలిచిపోయాయి.

ఐదు పశువుల మృతి

జహీరాబాద్ మండలం సత్వార్‌లో రెండు ఇళ్లు పాక్షికంగా కూలాయి. న్యాల్‌కల్ మండలంలోని మామిడ్గి గ్రామంలో నాలుగు ఇళ్లు కూలి నాలుగు గేదెలు, ఒక ఆవు మృతి చెందాయి.

నీట మునిగిన పంటలు

ఈ వర్షాలకు హత్నూర, సంగారెడ్డి, కంది, కోహీర్ తదితర మండలాల్లో వేసిన పత్తి చేనులో నీరు నిలిచింది. దీంతో పంట దెబ్బతినే అవకాశాలున్నట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. అలాగే నారాయణఖేడ్ ప్రాంతంలో చేతికందే దశలో ఉన్న పెసర పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నదాతలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వర్షపాతం వివరాలిలా

జిల్లాలోని ఆయా మండలాల్లో కురిసిన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా శనివారం ఒక్కరోజే 5.37 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదయింది. మండలాల అధికారల సమాచారం మేరకు వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి..

మండలం	వర్షపాతం (సెం.మీ.)
రామచంద్రాపురం	10.02
జహీరాబాద్	9.52
కొండాపూర్	8.20
పటాన్‌చెరు	7.50
సంగారెడ్డి	6.70
కంది	6.74
జిన్నారం	5.40
కోహీర్	5.22
మనూరు	5.04
నాగల్‌గిద్దలో	5.04
హత్నూర	4.12
నారాయణఖేడ్	3.68
కల్హేర్	3.72
ఝరాసంగం	3.30
న్యాల్‌కల్	2.84
రాయికోడ్	2.74
కంగ్టి	2.64

కోటి బతుకమ్మ చీరల పంపిణీ

- 18 ఏళ్లు నిండిన మహిళలందరికీ...
- గ్రామాల వారీగా కార్యాచరణ
- రేషన్ షాపుల ఆధారంగా జాబితా
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదేశం



సచివాలయం నుంచి వీడియో కన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్

సంగారెడ్డి రూరల్: బతుకమ్మ పండగను పురస్కరించుకుని రాష్ట్రంలో కోటి చీరలను పంపిణీ చేయనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ తెలిపారు. సచివాలయం నుంచి శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ చీరల పంపిణీకి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న, 18 ఏళ్లు నిండిన మహిళలందరికీ సెప్టెంబరు 18, 19ల్లో చీరల పంపిణీకి అర్హులుగా గుర్తిం చాలని సూచించారు. ఒక వేళ పంపిణీ చేయగా మిగిలిన వాటిని సెప్టెంబరు 20న ఇవ్వాలన్నారు. టెస్కో నుంచి వచ్చే సరుకులు భద్రపర్చేందుకు జిల్లాల్లో గోడౌన్లను గుర్తించి భద్రపరచాలని ఆదేశించారు. గోడౌన్లను అధికారులు ప్రభుత్వ భవనాలనే ఎంపిక చేసి గుర్తించాలన్నారు. ఏదేని కారణంతో మహిళలు బతుకమ్మ చీరలను తీసుకోని పక్షంలో వారి భర్తలు, లేదా తల్లి, అత్తలకు అందజేయాలని ఆదేశించారు. బతుకమ్మ చీరల పంపిణీ రేషన్ షాపుల జాబితా ఆధారంగా పంపిణీ చేయాలన్నారు. జిల్లాల్లో గ్రామాల వారీగా కార్యాచరణ రూపొందించాలన్నారు. బతుకమ్మ చీరలను తీసుకునే మహిళలు తమ వెంట ఆధార్ కార్డు లేదా ఏదేని గుర్తింపు కార్డు తెచ్చేలే అవగాహన కల్పించాలని తెలిపారు. చీరల పంపిణీకి బృందాలను ఏర్పాటుచేసి వారికి సరైన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. అనంతరం కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన జీఎహ్ఎంసీ పరిధిలోకి కొన్ని ప్రాంతాలు ఉన్నాయని, ఆ మేరకు పట్టణ ప్రాంతాల్లో కూడా బతుకమ్మ చీరల పంపిణీకి తగు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ వెంకటేశ్వర్లు, డీపీవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పెన్షన్ బిక్ష కాదు.. ఉద్యోగి హక్కు

- ఉద్యోగుల సౌకర్యాలను కొల్లగొట్టడం దారుణం
- టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి

మెదక్ అర్బన్: పెన్షన్ ప్రభుత్వం వేసే బిక్ష కాదని, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి అన్నారు. శనివారం టీయూపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచ బ్యాంకు షరతులకు లొబడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల సౌలభ్యాలు కొల్లగొడుతున్నట్టు ఆరోపించారు. సెప్టెంబరు 1న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. 30 ఏళ్లు ప్రభుత్వానికి సేవ చేసే ఉద్యోగులకు వసతులు కల్పించకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు టీయూపీసీ పోరాడుతుందన్నారు. సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముత్యాలు, సంగయ్య, బాధ్యులు రాంకిషన్, జీవరత్నం, యాదగిరి, కాముని రమేష్, చంద్రశేఖర్, శేఖర్, భూషణం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అపోహలను నమ్మకండి

- పిల్లలకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ ఇప్పించాలి
- లేదంటే భవిష్యత్తులో వ్యాధులు సోకే అవకాశముంది
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మోజీరాం రాథోడ్

కోహీర్: అపోహలతో తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌ను వేయించకపోవడంతో భవిష్యత్తులో పిల్లలకు వ్యాధులు వచ్చే అవకాశముంటుందని జిల్లా వైద్యాధికారి మోజీరాం రాథోడ్ అన్నారు. శనివారం కోహీర్‌లోని ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన ఎంఆర్ వ్యాక్సిన్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కోహీర్ ప్రాంతానికి చెందిన మైనార్టీలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పుకార్లను నమ్మి తమతమ పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించడం లేదని తెలిసిందని, అది సరి కాదన్నారు. పిల్లలు క్షేమంగా ఉండాలనే ప్రభుత్వం వ్యాక్సిన్లను పంపిణీ చేస్తోందన్నారు. వ్యాక్సిన్ వేయించుకోని వారికి భవిష్యత్తులో తట్టు, జ్వరం, శ్వాసకోశ, దగ్గు వంటి వ్యాధులు సోకే ప్రమాదముందన్నారు. వైద్యుల సూచనలను పాటించి తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్‌ను వేయించాలని మోజీరాం రాథోడ్ కోరారు. కార్యక్రమంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సమన్వయకర్త చరక్, ఆర్డీవో అబ్దుల్‌అహ్మద్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, వైద్యులు సరళ, సోయబ్, మను, శ్రీధర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో మోజీరాం రాథోడ్

సినిమాలు

పటాన్‌చెరు
ఎస్‌ఎస్‌వీ — జయ జానకి నాయక
రుక్మిణి — అర్జున్‌రెడ్డి

రామచంద్రాపురం
సంగీత — జయ జానకి నాయక
జ్యోతి — ఫిదా

సదాశివపేట
జ్యోతి — లై
మహేశ్వరి — అర్జున్‌రెడ్డి

బొల్లారం
జ్యోతి — అర్జున్‌రెడ్డి

సంగారెడ్డి
నటరాజ్ — జయ జానకి నాయక
రుక్మిణి — నేనేరాజు నేనే మంత్రి
సితార — అర్జున్‌రెడ్డి

జోగిపేట
శ్రీవెంకటేశ్వర — లై

ఈ నెలలో మరుగుదొడ్ల మంజూరు పూర్తవ్వాలి

• స్వచ్ఛభారత్ జిల్లా కన్సల్టెంట్ శ్రీకాంత్

జోగిపేట: ఆగస్టు నెలాఖరులోగా అందోలు మండలంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు వ్యక్తిగత మరుగుదొడ్ల అర్హుల ఎంపిక, మంజూరీ పూర్తవ్వాలని, లేకపోతే చర్యలు తప్పవని స్వచ్ఛభారత్ జిల్లా కన్సల్టెంట్ శ్రీకాంత్ హెచ్చరించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కరుణశీల అధ్యక్షతన స్వచ్ఛభారత్‌పై ఐకేపీ, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీతో సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు డిసెంబర్ నెలాఖరులోగా జిల్లాను వందశాతం ఓడీఎఫ్ జిల్లాగా మార్చాల్సిందేనన్నారు. అర్హుల ఎంపిక పూర్తై లబ్ధిదారుడితో ప్రతిపాదిత స్థలంలో ఫోటో దిగగానే, వారి అకౌంట్లో రూ.6 వేలు జమ అవుతాయన్నారు. మిగతా రూ.6 వేలు నిర్మాణం పూర్తయిన తర్వాత జమ చేస్తామన్నారు. అందోలు మండలానికి 4343 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరవగా కేవలం 2157 మందిని మాత్రమే ఎంపిక చేశారన్నారు. మిగతా 2186 మరుగుదొడ్లకు అర్హుల ఎంపిక, మంజూరీని ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాస్ రావు, ఈజీఎస్ ఏపీవో మధుసూదన్ రావు, ఐకేపీ ఏపీఎం మాణిక్యం, ఈజీఎస్ టీఏ, ఎఫ్ఏలు, ఐకేపీ సీసీలు, కార్యదర్శులు వీరయ్య, పాపయ్య, శ్రీకాంత్, రమేశ్, పాల్గొన్నారు.

పాఠశాలను దత్తత తీసుకున్న డాకూరి ఫౌండేషన్



నీటి శుద్ధి ప్లాంటును ప్రారంభిస్తున్న డాకూరి జోగినాథ్

జోగిపేట: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను జోగిపేటకు చెందిన డాకూరి గాలయ్య ఫౌండేషన్ దత్తత తీసుకుంది. జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దివంగత డాకూరు గాలయ్య స్మారకార్థం డాకూరి గాలయ్య ఫౌండేషన్‌ను ఆయన కుమారులు డాకూరి జోగినాథ్, డీ.జీ. వెంకటేశం, దివంగత డాకూరి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో శనివారం ఫౌండేషన్ సభ్యుడు డాకూరి శివశంకర్, డాకూరి శివచంద్రశేఖర్, డాకూరి అభినవ్ పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. శనివారం డాకూరి గాలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు రూ. లక్ష ఖర్చుతో ఏర్పాటు చేసిన ప్లాంటును డాకూరి జోగినాథ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, నగర పంచాయతీ చైర్‌పర్సన్ ఎస్.కవితా సురేందర్ గౌడ్, వైస్ చైర్మన్ తుడుం రాములు, ఫౌండేషన్ సభ్యులు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు భిక్షపతి స్వామి, కౌన్సిలర్లు పిట్ల లక్ష్మణ్, గోహెర్ అలీ, ఖాదిరాబాద్ సర్పంచ్ రమేశ్ జ్యోషి, పీఏసీఎస్ డైరెక్టర్ హన్మండ్లు, చేనేత సంఘం మాజీ చైర్మన్ పీ. అభినవ్ సత్యం, మాజీ ఎంపీటీసీ శివశేఖర్, అర్ఫత్ మొహియొద్దీన్, నాయకులు గాజుల అనిల్, టీ. ప్రవీణ్, రామకృష్ణ, జగదీశ్, యాదగిరి, వైద్యుడు మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాదుస్తులు అందజేత

రామచంద్రాపురం: క్రీడలతోనే మానసికోల్లాసం పొందగలమని టీఆర్ఎస్ నాయకులు టి.కుమార్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సంగారెడ్డిలో జరగనున్న టోర్నమెంట్‌కు హాజరౌతున్న నేపథ్యంలో కుమార్‌గౌడ్ 50 మంది విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన యూనిఫాంను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వీరయ్యగౌడ్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో టీఆర్ఎస్ నాయకుడు కుమార్‌గౌడ్

లంబోదరుడికి నీరాజనం

• ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

పటాన్‌చెరు: పటాన్‌చెరు ప్రాంతంలో వినాయక నవరాత్రులు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో వర్తకసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో, గౌతంగనర్, శాంతినగర్, జేపీ కాలనీ, శాంతినగర్, శ్రీనగర్ కాలనీల్లో, అమీన్‌పూర్ మండల పరిధిలోని బీరంగూడా శివాలయం ఎక్స్‌రోడ్డులో, కిష్టారెడ్డిపేట, ముత్తంగి, ఇస్నాపూర్ చౌరస్తాల్లో భారీ వినాయకులను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టిబందోబస్తు, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని సీఐ ప్రభాకర్ తెలిపారు.

రామచంద్రాపురంలో

రామచంద్రాపురం: పట్టణం, మండల గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వినాయక మండపాల్లో ఎమ్మెల్సీ వి.భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు వి.సింధూఆదర్శరెడ్డి, అంజయ్యయాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బి.పుష్పనగేష్‌యాదవ్, సాయిబాబ దేవాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.అంజిరెడ్డి దంపతులు, ఎంపీపీ ఎన్.యాదగిరియాదవ్, సర్పంచ్ ఎం.జయమ్మ బండలగూడలోని వివిధ మండపాల్లో, తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్, కొల్లూరు, ఈదులనాగులపల్లి, వెలిమెల గ్రామాల సర్పంచులు మల్లెపల్లి సోమిరెడ్డి, జి.కల్పనశ్రీనివాస్, వర్త్య ఠాగూర్ భాష, ముక్కెర లక్ష్మమ్మ, ఆగమయ్య, ఉపసర్పంచ్‌లు రాగం దేవేందర్‌యాదవ్, పీ.శ్యాంరావు, కె.రాజుగౌడ్, విఠల్, నరేందర్‌రెడ్డి వివిధ వినాయక మండపాల్లో పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ రాములుగౌడ్ ఈదులనాగులపల్లిలో, పీఏసీఎస్ చైర్మన్ మల్లెపల్లి బుచ్చిరెడ్డి తెల్లాపూర్‌లో, మాజీ సర్పంచ్‌లు కుమార్ గౌడ్, యాదయ్య, బి.మల్లేశంగౌడ్, ఆర్.మహిపాల్ గౌడ్ ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.

హత్నూరలో

హత్నూర: మండలంలో వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.





వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు

జిన్నారంలో

జిన్నారం: మండల వ్యాప్తంగా వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. జిన్నారం, గడ్డపోతారం, ఖాజీపల్లి, బొల్లారం, శివానగర్, సోలక్‌పల్లి, కొడకంచి, మాధారం, ఊట్ల, మంగంపేట గ్రామాల్లో వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

గుమ్మడిదలలో

గుమ్మడిదల: మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. గుమ్మడిదల, బొంతపల్లి, అన్నారం, కానుకుంట, నల్లవల్లి, కొత్తపల్లి, మంబాపూర్, దోమడుగు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మికత చోటు చేసుకుంది. గుమ్మడిదలలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, దుకాణాల వద్ద ఏర్పా టు చేసిన వినాయకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



పూజలు నిర్వహిస్తున్న జడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్




జిన్నారంలో వినాయక మండపంలో పూజలు



పూజలు చేస్తున్న కార్పొరేటర్ శంకర్‌యాదవ్

పల్లుగుమీది పోచమ్మ ఆలయ పాలకవర్గం ఖరారు?



పల్లుగుమీది పోచమ్మతల్లి ఆలయం

హత్నూర: హత్నూర మండలం నాగారం గ్రామ పంచాయతీలోని శేర్ఖాన్‌పల్లి గ్రామ శివారులో గల పల్లుగుమీది పోచమ్మ తల్లి పాలకవర్గం ఎట్టకేలకు ఖరారు అయినట్లు తెలిసింది. దట్టమైన పచ్చని అటవీ ప్రాంతంలో కొలువుదీరిన పల్లుగుమీది పోచమ్మ తల్లి భక్తుల కొంగుబంగారంగా పేరొందింది. హైదరాబాద్ నగరానికి అతి సమీపంలో ఈ ఆలయం ఉండటంతో నిత్యం భక్తుల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. అయితే పల్లుగుమీది పోచమ్మతల్లి ఆలయాన్ని ప్రభుత్వం నాల్గు సంవత్సరాల క్రితం దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకున్నప్పటికీ ఇప్పటి వరకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ నాయకులు కొందరు చైర్మన్‌గిరిపై దృష్టి పెట్టారు. అయినప్పటికీ నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులు భర్తీ చేయకుండా పార్టీ పెద్దలు స్తబ్దుగా ఉండటంతో కొంత కాలంగా ఇక్కడి నాయకులు కూడా మిన్నకుండిపోయారు. ఇటీవల సీఎం కేసీఆర్ దసరా వరకు నామినేటేడ్ పదవులు భర్తీ చేస్తామని చెప్పడంతో ఇక్కడి ఆశావాహుల్లో తిరిగి ఆశలు చిగురించాయి. ఇక ఈసారి ఎలాగైనా ఆలయ పాలకవర్గాన్ని ప్రకటించేందుకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కూడా సుముఖంగానే ఉన్నట్లు తెలిసింది. అందులో భాగంగానే డైరెక్టర్ల ఎంపిక కూడా దాదాపు పూర్తయినట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నికైన డైరెక్టర్లలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకోవాల్సి ఉంటుంది. మొదటి నుంచి చైర్మన్‌గిరి కోసం నాగారం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు సిద్దుల ప్రభాకర్, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, నాయకుడు అశోక్ పార్టీల పెద్దల వద్ద ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. చైర్మన్ పదవీ ఆశిస్తున్న ముగ్గురిని పిలిచి పార్టీ ముఖ్యులతో పాటు ఎమ్మెల్యే కూడా వారికి పలు విధాలుగా నచ్చ చెప్పినట్లు తెలిసింది. ఇందులో పార్టీ సీనియర్ నాయకుడు సిద్దుల ప్రభాకర్ పేరు దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. వీలైనంత త్వరగా చైర్మన్‌తో పాటు పాలకవర్గాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిసింది. ఇక పల్లుగు మీది పోచమ్మ తల్లి ఆలయానికి మొట్టమొదటి చైర్మన్‌గిరి ఎవరిని వరిస్తుందోనని మండలంలో చర్చనీయాంశంగా మారింది.

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణి



మదర్‌థెరిస్సా చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు రూరల్: మదర్‌థెరిస్సా జన్మదినం సందర్భంగా శనివారం ఇస్నాపూర్ ఇందిరమ్మ కాలనీలో చిట్కుల్ బ్యూలాస్కూల్ ప్రిన్స్‌పాల్ రాజ్యలక్ష్మి దివ్యాంగులకు ఉచితంగా నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కండర క్షీణత వ్యాధిగ్రస్థుల సంఘం జిల్లా నాయకులు రవికుమార్, ఉపాధ్యాయులు శ్రీదేవి, రవి, స్థానిక నేతలు మామిడిపల్లి రవి, మన్నె రఘు పాల్గొన్నారు.

'ప్రతి మండపం వద్ద గ్రామ సేవకుడు'

జోగిపేట: పట్టణంతో పాటు మండలంలో ఏర్పాటు చేసిన ప్రతి వినాయక మండపం వద్ద గ్రామ సేవకులను నియమిస్తున్నట్టు జోగిపేట ఎస్ఐ పరమేశ్వర్ గౌడ్ అన్నారు.

జై బోలో గణేష్ మహరాజ్‌కీ

• వైభవంగా వినాయక చవితి వేడుకలు • వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన గణనాథుడు• విద్యుత్ కాంతులతో వెలుగుతున్న మండపాలు





వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిరవి దంపతులు, డీఎస్పీ తిరుపతన్న, సీఐ రామకృష్ణారెడ్డి, తోపాజి అనంతకిషన్

సంగారెడ్డి అర్బన్: జై బోలో గణేష్ మహరాజ్‌కు జై అంటూ విఘ్నేశ్వరుడికి భక్తులు జై కొడుతూ మండపాల్లో బొజ్జగణపతి విగ్రహాలను అమర్చారు. విఘ్నాలను తొలగించే భగవంతుడిగా పేరు గాంచిన విఘ్నేశ్వరుడికి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించేందుకు బారులు తీరారు. సంగారెడ్డి పట్టణంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వినాయక మండపాలను ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండపాలను నిర్వాహకులు పలు రకాలుగా అందంగా ముస్తాబు చేసి విద్యుత్ కాంతులతో అలంకరించారు. వినాయకుడు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చి పూజలందుకున్నారు. పండగ సందర్భంగా వినాయకుడికి ఎంతో ప్రీతిపాత్రమైన తీపి వంటకాలు ఉండ్రాళ్లు, పాశం, లడ్డూలతో స్వామివారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పూజలనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రముఖుల ప్రత్యేక పూజలు

పట్టణంలోని గంజిమైదాన్‌లో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దంపతులు, చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డీఎస్పీ తిరుపతన్న, పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో సంఘం సభ్యులు పవన్, ముకురాల శ్రీకాంత్ గౌడ్, ఫణిందర్, కిరణ్‌గౌడ్, శశ్వంత్, వినోత్, మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు. మాధవనగర్‌లోని హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన లాల్‌బాగ్ గణపతి విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోపాజి అనంతకిషన్, శివాజీ నగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు బొంగుల విజయలక్ష్మిరవి, భవానీ మందిర్ వద్ద శ్రీనగర్ కౌన్సిలర్ నాయికోటి రమేశ్, యువకులు, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ శివారులోని శ్రీ వైకుంఠపురంలో ఏర్పాటు చేసిన ఆవు పేడతో తయారు చేసిన 18అడుగుల వినాయక విగ్రహానికి ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదాచార్యులు, ట్రస్టు నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు.

మండలాల్లో

సంగారెడ్డి రూరల్: వినాయక చవితి పండగను పురస్కరించుకుని శుక్రవారం భక్తులు మండలంలోని పోతిరెడ్డిపల్లి, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, పసల్‌వాది, కులబ్‌గూర్, కల్పగూర్, చింతల్‌పల్లి, ఇర్గిపల్లి, నాగాపూర్ గ్రామాల్లో గణనాథుని విగ్రహాలు ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోరం జిల్లా అధ్యక్షుడు మనోహర్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుమంగళిచంద్రశేఖర్, సాయమ్మ, వనజా జనార్దన్, పావణి వెంకటేశ్, ముచ్చిరాములు, కటకం రాజు పాల్గొన్నారు.

కందిలో

కంది: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లోని యువజన సంఘాల ఆధ్వర్యంలో కంది, చెర్యాల్, చెర్లగూడెం, ఆరుట్ల, బ్యాతోల్, చిద్రుప్ప, ఎద్దుమైలారం, ఎర్దనూర్, ఇంద్రకరణ్, జూల్‌కల్, కలివేముల, కాశీపూర్, కవలంపేట, మక్తఅల్లూర్, మామిడిపల్లి, తోపుగొండ, ఉత్తర్‌పల్లి, ఓడీఎఫ్‌లో వినాయక చవితి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు.

సదాశివపేటలో

సదాశివపేట: పట్టణంలోని నెలకొల్పిన భారీ మండపాల్లో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుడికి భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని శైవ, వైష్ణవ దేవాలయాల్లో వినాయకులను ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా వేద పండితులు పూజలు నిర్వహించారు.




చాణక్యపురి కాలనీ, నారాయణ రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు



గణనాథుడినికి పూజలు నిర్వహిస్తున్న కౌన్సిలర్ ఉల్లిగడ్డల చాయాశాంత్‌కుమార్



పూజలు చేస్తున్న జడ్పీటీసి మనోహర్ గౌడ్



పోతిరెడ్డిపల్లిలో వినాయకుడికి పూజలు చేస్తున్న గ్రామ సర్పంచ్ సుమంగళి చంద్రశేఖర్

రూ.8లక్షల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



బాధితులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట: అనారోగ్యంతో ఆసుపత్రుల పాలై ఖరీదైన వైద్యం చేయించుకోలేని బాధితులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రూ.8లక్షల 17వేల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. మొత్తం 26 మంది బాధితులు ఈ ఆర్థిక సహాయాన్ని అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరమన్నారు. ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా బాధితులు పేర్కొన్నారు.

'ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీని విడుదల చేయాలి'

సంగారెడ్డి అర్బన్: ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీని విడుదల చేయాలని కోరుతూ శనివారం సంగారెడ్డికి వచ్చిన ఎస్సీ కార్పొరేషన్ ఎండి.లచ్చురాంకు అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కె.జగన్ మాట్లాడుతూ నిరుపేద దళితులకు మూడెకరాల భూమిని త్వరితగతిన ఇప్పించాలని, జిల్లాలో యూనిట్లను పెంచాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి దళితుడికి రుణం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శులు భిక్షపతి, విల్సన్, సురేశ్, విష్ణు, శ్రీకాంత్, రాములు, ప్రభాకర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

'సామూహిక సెలవును విజయవంతం చేయండి'

సదాశివపేట రూరల్: రాష్ట్రంలో అమలవుతున్న సీపీఎస్ నూతన పెన్షన్ విధానం రద్దును కోరుతూ సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రం సంగారెడ్డిలో నిర్వహించే ర్యాలీలో పాల్గొని ఉద్యోగులంతా సామూహిక సెలవు విజయవంతం చేయాలని టీపీఎస్‌ఈఏ రాష్ట్ర నాయకులు పోల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పోల శ్రీనివాస్ తహసీల్దార్ ఇ.అనీల్‌కుమార్‌తో కలిసి సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అంజన్‌కుమార్‌యాదవ్, మండల అధ్యక్షుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా'

సంగారెడ్డి రూరల్: కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్, జగన్‌మోహన్, కేజీబీవీ ఉపాధ్యాయులు కవిత, అతియ, సుల్తానా, ఉన్నాసా బేగం, మంజుల, రఫియాసుల్తానా, సీత, యాస్మిన్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

29న ఈపీఎస్ పింఛను అవగాహన సదస్సు

సంగారెడ్డి రూరల్: వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీసెస్ (వికాస్) ఆధ్వర్యంలో ఈపీఎస్ 95 పింఛను పై ఈ నెల 29న సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డులోని భారతీయ కిసాన్ సంఘ్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు బీఎస్ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ బోర్డు ట్రస్ట్ సభ్యుడు జగదీశ్వర్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ సదస్సులో వివిధ కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు టీపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం

సంగారెడ్డి అర్బన్: టీపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 27న ఉదయం 10గంటలకు సంగారెడ్డిలోని శాంతినగర్ ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

11వ రోజుకు చేరిన సమ్మె

సంగారెడ్డి రూరల్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండల స్థాయి ఉద్యోగులు అకౌంటెంట్లు, ఆపరేటర్లు, అటెండర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం పదకొండు రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని, కనీస వేతనాలు రూ.18వేలు అందజేసి హెచ్ఆర్ పాలసీ కల్పించాలన్నారు. ఆరోగ్య భద్రత, స్త్రీనిధి ఇన్‌సెంటివ్ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్, మంజుల, పద్మ, శోభన్, ప్రభు, సుజాత, అంజయ్య పాల్గొన్నారు.

'సీఎం హామీలు అమలు చేయాలి'

సంగారెడ్డి రూరల్: ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చాంద్‌పాషా డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని శుక్రవారం మహిళలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు, పోలీసు, హోంగార్డులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని, అర్హత కలిగిన కానిస్టేబుళ్లకు పదోన్నతులు కల్పించాలని, పత్రికా రంగంలో పనిచేస్తున్న వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్‌కు వినతి పత్రం అందజేశారు.



సంగారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణఖేడ్ సినిమాలు

షెట్కార్‌సువర్ణ	వివేకం
వెంకటేశ్వర	నేనే రాజు.. నేనే మంత్రి

పెద్దశంకరంపేట

లక్ష్మి	జయ జానకి నాయక

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో స్తంభిస్తున్న రాకపోకలు



డైవర్షన్ రోడ్డు కొట్టుకు పోవడంతో నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

సిర్గాపూర్: స్థానిక కాంట్రాక్టర్లకు మండల కేంద్రం సిర్గాపూర్ మీదుగా కంగ్టి వయా వాసర్‌కు 2015న బీటీ రోడ్డు, వంతెనల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 1 కోటి 80 లక్షల నిధులు మంజూరు చేయించింది. అప్పటి నుంచి పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ నత్త నడకన పనులు చేస్తూ ఇప్పటికీ వంతెనలు పూర్తి చేయలేదు. గత రెండు సంవత్సరాలుగా చీమల్‌పాడ్, సంఘం, వాసర్, సింగార్ బొగుడ తండా, తదితర గ్రామాల వారు వర్షం కురియగానే రాకపోకలు నిలిచి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రతి రోజు పొలాలకు వెళ్లే రైతులు నానా అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుంది. 2 నెలల నుంచి కురుస్తున్న అడపా దడపా వర్షాలకు డైవర్షన్ రోడ్డు కూలి పోతు రాకపోకలు స్పందిస్తున్నాయి. దీంతో పాఠశాలలకు వేళ్లే విద్యార్థులు గైర్హాజరు అవుతున్నారు. శనివారం సింగార్ బొగుడ తండాకు చెందిన సంగ్రాం (60) వాగులో నుంచి దాటుతూ తెగిపడిన విద్యుత్ తీగలు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి పలు గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టారు. వెంటనే పనులు పూర్తి చేయక పోతే ఇబ్బందులు కల్గుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'డబుల్ బెడ్ రూం ఇళ్లకు 82 దరఖాస్తులు'

మనూరు: మండల పరిధిలోని దన్వార్‌లో డబుల్‌బెడ్‌రూం ఇండ్లకుగాను 82 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ వసంత్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వమించామన్నారు. గ్రామంలో సర్వే నెంబరు 60 లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి రెండు ఎకరాల భూమిని పరిశీలించామన్నారు.

గ్రామం నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదికను పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయం

● మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్



కిష్టారెడ్డి సమాధి వద్ద పూలమాలతో నివాళులర్పిస్తున్న జహీరాబాద్ మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్ పక్కన కిష్టారెడ్డి తనయుడు సంజీవరెడ్డి

నారాయణఖేడ్: దివంగత మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి లేని లోటు పూడ్చలేనిదని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని జహీరాబాద్ మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ మండలం పంచగామలో ఏర్పాటు చేసిన కిష్టారెడ్డి ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కిష్టారెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా సేవలు అందించారన్నారు. ఆయన చనిపోయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంకా మనమధ్యే ఉన్నట్లుగా ఉందన్నారు. అంతకు ముందు పంచగామలోని కిష్టారెడ్డి సమాధి వద్ద ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డి సతీమణి గాలమ్మ సోదరుడు విఠల్‌రెడ్డి, కుమారులు సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డిలతో పాటు కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ద్వితీయ వర్ధంతి కార్యక్రమానికి మాజీ సీడీసీ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ చీనూరి భాస్కర్, రాయికోడ్ ఎంపీపీ వెంకట్‌రావు, డీసీసీ ప్రధాన కార్యదర్శి శంకరయ్యస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారుతీరెడ్డి, ముత్యం మహేశ్వర్, సురేందర్‌రెడ్డి, మాదవరావు, మండల కోఆప్షన్ సభ్యులు తాహేర్, న్యాయవాదులు బస్వరాజ్, విష్ణువర్దన్‌రెడ్డి, సంగన్న నివాళులర్పించారు. అంతే కాకుండా అంతర్గాం పీఠాధిపతి కరణ్ గజేంద్ర భారతీ మహరాజ్, కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహరాజ్‌లు కూడా నివాళులర్పించారు.

వైభవంగా వినాయక నవరాత్రోత్సవాలు



ఖేడ్‌లోని బసవేశ్వర చౌక్ వద్ద హిందుసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన ఏక దంతం మలుపులు తిరిగిన తొండంతో ఉన్న విగ్రహం



సూపర్ బజార్ కాలనీలో ప్రతిష్టించిన భారీ వినాయకుడు



'ఖేడ్'లోని ఏఎస్ నగర్‌లో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన సింహ వాహనంపై నిల్చొని ఉన్న వినాయకుడు

నారాయణఖేడ్: వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని నారాయణఖేడ్ ప్రాంతంలో పోటాపోటిగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తండాల్లో వినాయక మండపాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి విగ్రహాలను ఆకట్టుకునే విధంగా ప్రతిష్ఠించారు. నారాయణఖేడ్ పట్టణంలో 66 వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షెడ్డు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మండపంలోని వినాయకుడి విగ్రహం కూడా చూపరులను ఆకట్టుకునే విధంగా ఉంది. వాసవినగర్ గణేష్ మండలి వారు కూడా మండపంను ఆకట్టుకునే విధంగా వేశారు. సాంప్రదాయ బద్ధంగా ప్రధాన కూడళ్ల ఆలయాల వద్ద భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడంతో వాటిని దర్శించుకోవడానికి జనాలు శనివారం పోటి పడ్డారు.

సిర్గాపూర్‌లో

సిర్గాపూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. గణేశుని మంటపాలను అందంగా అలంకరించి విద్యుత్ కాంతులతో జిగేల్‌మనేలా అలంకరించారు. గ్రామ గ్రామాన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు, భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కల్హేర్‌లో

కల్హేర్: మండల కేంద్రమైన కల్హేర్‌తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి గృహంలో మట్టి వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్హేర్‌తో పాటు అన్ని గ్రామాల్లో 75 మండపాల్లో వినాయకుల విగ్రహాలు ప్రతిష్ఠించారు.

ఆకట్టుకుంటున్న రైతు వినాయకుడు

మండల పరిధిలోని బాచేపల్లిలో స్థానిక బస్టాండ్ కూడలిలో శివసేన యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన రైతు వినాయకుడు ఎంతో ఆకట్టుకుంటున్నాడు. తల పాగ చుట్టి నాగలిని భుజాన పెట్టుకొని భార్యను తోలుకుని పొలానికి వెళ్తున్నట్లు ఉన్న ఈ వినాయకుడిని చూడటానికి ప్రజలు తరలి వస్తున్నారు.

కంగ్టిలో

కంగ్టి: మండల కేంద్రమైన కంగ్టితో పాటు తడ్కల్, దెగుల్‌వాడి, భీంరా, తుర్కవడగాం, చాప్టా, దామర్‌గిద్ద, తదితర గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. గణేశ్ ఉత్సవాలను పురస్కరించుకొని యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. కంగ్టి గణేశ్ మందరంలో ఏర్పాటు చేసిన వరద గణేశ్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.

వేడుకల సందర్భంగా మండపాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఆయా మండపాల వద్ద భజనలు, కీర్తనలు చేపట్టారు. నిర్వాహకులు గణేశ్ మండపాలను విద్యుత్ దీపాలతతో పోటాపోటీగా అలంకరించారు.

ఆరడుగుల మట్టి గణపతి

కంగ్టి మండల పరిధిలోని నాగూర్(కె)లో బిరాదర్ శివానంద్ ఆరడుగుల ఎత్తులో మట్టితో తయారు చేసిన గణపతి విశేషంగా ఆకట్టుకుంటుంది. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న నాగూర్(కె) గ్రామానికి చెందిన శివానంద్ మండల పరిధిలోని తడ్కల్ చెరువు నుంచి తీసుకొని వచ్చిన ఒకటిన్నర క్వింటాళ్ల మట్టితో ఆరడుగుల ఎత్తులో అందమైన గణపతిని తయారు చేశాడు. వారం రోజుల పాటు శ్రమించి తయారు చేసిన ఈ మట్టి గణనాథుడి విగ్రహాన్ని నాగూర్(కె) లోని హనుమాన్ ఆలయంలో నెలకొల్పి ప్రత్యేక పూజలు చేశారు. కాగా మట్టితో అందంగా తయారు చేసిన ఈ గణనాథుడు అందరిని ఆకట్టుకున్నాడు.

సమగ్రాభివృద్ధే టీఆర్ఎస్ ధ్యేయం: భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: సమగ్రాభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఖేడ్ పట్టణ శివార్లలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ఆవరణలో క్రీడా మైదానం పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. గతంలోఎప్పుడు లేని విధంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయించామన్నారు. అంతే కాకుండా పాఠశాలలు, కళాశాలలోల మౌలిక వసతుల కోసం కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, జూక్కల్ సర్పంచ్ బుజ్జిబాయి, ఖేడ్ ఇన్‌చార్జి సర్పంచ్ నజీబ్, ఎంపీటీసీ అమిర్యానాయక్, ప్రిన్సిపాల్ పాపారావు, ఏఈ అంజిరెడ్డి పాల్గొన్నారు. కాగా వెంకటాపూర్‌కు చెందిన లక్ష్మికి రూ.11 వేలు, మనూరు మండలం వల్లూర్‌కు చెందిన మహాదేవికి రూ.33వేలు, అంజవ్వకు రూ.11 వేలు, ఉట్‌పల్లి పల్లికి చెందిన సంగప్పకు రూ.33 వేలు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సాయం అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కేశయ్య, రాములు, మల్గొండ పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు సమష్టి కృషి అవసరం

● సాధన సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మురళీమోహన్



జిల్లా స్థాయి బాలల హక్కుల పరిరక్షణ సమావేశంలో సాధన సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మురళీమోహన్

నారాయణఖేడ్: బాలలహక్కుల పరిరక్షణకు సమష్టి కృషి అవసరమని సాధన సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కు మురళీమోహన్ పేర్కొన్నారు. శనివారం నారాయణఖేడ్ లోని సీఎల్ఆర్సీ భవనంలో బాలల హక్కులపై నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మనిషి జీవితంలో బాల్యం ఎంతో అందమైందని, బాల్యంలో గడిచిన విధానాలతో జీవితం ముడి పడి ఉంటుందని అందువల్ల బాల్యం అత్యంత ముఖ్యమైందన్నారు. చిన్నతనం నుంచే పిల్లల మనస్సులపై ఎన్నో విషయాలు ముద్ర పడతాయన్నారు. అందువల్ల బాలల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కూడా కృషి చేయాలన్నారు. బాలలకు రాజ్యాంగంలో అనేక హక్కులు ఉన్నాయన్నారు. 18 సంవత్సరాల లోపు బాల బాలికల సంరక్షణ పోషణ ప్రధాన అంశమన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ధ్యక్షులు మారుతిరెడ్డి, ఉపాధి హామి ఏపీడీ రాకేశ్ శ్రీవత్సవ, టీఎస్ యూటీఎఫ్ నాయకులు అశోక్, నరేశ్, టీపీయూఎస్ నాయకులు జగదీశ్, టీటీఎఫ్ నాయకులు కిషన్‌రావు, డీసీపీవో విఠల్, హెచ్ఎంలు ఏసుదాస్, రామారావు, గోపాల్, సాధన బాధ్యులు రాహుల్, లింగం, రాజు, యాదగిరి పాల్గొన్నారు.

మనూరులో 50.4 మి.మీ. వర్షం

మనూరు: శనవారం తెల్లవారు జామున వరకు 50.4 మి.మీ వర్షం కురిసినట్లు తహసీల్దార్ వసంత్‌కుమార్ తెలిపారు. భారీ వర్షం కురియడంతో వరద నీరు మంజీర నదిలోకి చేరడంతో మంజీర నదికి నిండు కుండలా జలకళ వచ్చింది.

పూర్తి స్థాయికి చేరుతున్న నల్లవాగు నీటి మట్టం

సిర్గాపూర్: మండల పరిధిలోగల నల్లవాగు ప్రాజెక్టులో నీరు పూర్తి స్థాయిలోకి చేరుకుంటున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టు నీటిమట్టం పెరిగింది. పూర్తి నీటి మట్టం 1493 అడుగులు కాగా శనివారం నాటికి 1492.5 అడుగుల స్థాయికి చేరింది.



ఎంపీడీవో కార్యాలయం వద్ద
వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

‘సీపీఎస్ విధానం రద్దు చేయాలి’

కోహీర్: రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని శనివారం మండల కేంద్రమైన కోహీర్‌లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించే ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్‌నాథ్ రెడ్డి, సురేందర్, పద్మారావు, బాబు, వల్లభజోషి, నర్సింలు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలంలో డబుల్ బెడ్‌రూంలా?

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలోని ఐడీఎస్ఎంటీ కాలనీ వివాదాల్లో ఉందని, అట్టి స్థలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేయిస్తామని అధికారులు, పాలకులు చెప్పడం సరికాదని మాజీ కౌన్సిలర్ అమనుల్లాగోరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐడీఎస్ఎంటీలో గల వివిధ సర్వే నంబర్‌లలో గతంలో ప్లాట్లు కేటాయించినప్పటికీ వివిధ కారణాల మూలంగా ఆ స్థలాలు వివాదాస్పదంగా మారాయన్నారు. ఈ విషయంలో పాలకులు, అధికారులు ఆలోచించి లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన కోరారు.

బీజేపీ నియోజకవర్గ కన్వీనర్‌గా శ్రీనివాస్‌గౌడ్



బీజేపీ నియోజకవర్గ కన్వీనర్‌గా
నియామక పత్రం అందుకుంటున్న శ్రీనివాస్‌గౌడ్

జహీరాబాద్: బీజేపీ జహీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తూ శనివారం ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు బీజేపీ నాయకులు సహకరించాలన్నారు. అందులో భాగంగా పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఆయనకు పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పూల సంతోశ్, బక్కయ్యగుప్త, బండివెంకట్, బాల్‌రెడ్డి, తుక్కారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రమేశ్ గౌడ్, వేణు కటికె, అల్లాడి వరుణ్, లడ్డు యాదవ్, లింగన్న పాల్గొన్నారు.

ఘనంగా గార్డెన్ దొర వర్ధంతి

జహీరాబాద్: పట్టణంలోని ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాలలో శనివారం గార్డెన్ దొర వర్ధంతిని క్రిష్టియన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని భావించి గార్డెన్ దొర ఈ ప్రాంతంతో విద్యాభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. అందులో భాగంగా రక్తదాన శిబిరం, పూర్వ విద్యార్థుల పరిచయం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి వై.నరోత్తం, వైద్యులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు



ఝరాసంగంలోని మండపంలో కొలువుదీరిన గణనాథుడు



కోహీర్ మండలం గొటిగార్‌పల్లిలో ప్రతిష్టించిన వినాయకుడు

జహీరాబాద్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ డివిజన్‌లోని కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, రాయికోడ్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాలతో పాటు జహీరాబాద్ పట్టణంలో శుక్రవారం సుమారు 500మేర వినాయక విగ్రహాలను మండపాల్లో, ఇళ్లలో ప్రతిష్ఠించారు. మండపాలను రంగురంగుల పేపర్లు, అరటిఆకులు, చెరుకు గడలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. సాయంత్రం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి గణనాథులను ప్రతిష్ఠించారు. వాడవాడలా వినాయక మండపాలే దర్శనమిస్తున్నాయి. 9రోజుల పాటు వినాయక నవరాత్రిమహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు మండపాల కమిటీల సభ్యులు ఏర్పాటు చేసుకున్నారు. వివిధ రకాల వినాయకులు మండపాల్లో భక్తులను ఆకర్షిస్తున్నాయి. ఇదిలా ఉండగా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం సహజత్వానికి దగ్గరగా నవధాన్యాలతో అలంకరించారు. పట్టణంలోని విద్యుత్ కాలనీలో ప్రతి ఏటా మాదిరిగానే ఈ సారి కూడా మట్టి వినాయకుడిని మండపంలో ప్రతిష్ఠించారు. పట్టణంలోని రాచన్నపేట, మాణిక్ ప్రభు మహల్లాలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

రాయికోడ్‌లో

రాయికోడ్: మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని శ్రీవీరభద్రేశ్వర ఆలయం, పాండురంగేశ్వర ఆలయం, ముమ్మాదేవి, భూంగొండేశ్వర ఆలయాలతో పాటు ఆయా కాలనీలలో మండపాలను ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్ఠించారు. సాయంత్రం అర్చకులు వేద మంత్రోచ్ఛారణలు చేసి స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు. అలాగే మండల పరిధిలోని హస్నాబాద్, సింగితం, దౌల్తాబాద్, సిరూర్, మహబత్‌పూర్, పాంపాడ్, చిమ్నాపూర్, ఇటికేపల్లి, పీపడ్‌పల్లి, నల్లంపల్లి తదితర గ్రామాల్లో కూడా యువజన సంఘాల సభ్యులు వినాయకులను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. కుస్నూర్‌లో యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి మండపాన్ని కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఆయా కార్యక్రమాల్లో చత్రపతి, వివేకానంద, భూంగొండేశ్వర యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. మండలంలో 81 వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఎస్ఐ విశ్వనాథ్ ఆయా గ్రామాలను సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడారు.



జహీరాబాద్ పట్టణంలోని మండపాల్లో
ప్రతిష్ఠించిన వినాయకుడు

కోహీర్‌లో

కోహీర్: మండల కేంద్రమైన కోహీర్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని 85 గణనాథులను ప్రతిష్ఠించారు. అత్యధికంగా దిగ్వాల్ గ్రామంలో 15 వినాయకులను ప్రతిష్ఠించారు. భక్తిశ్రద్ధలతో శుక్రవారం భక్తులు, మండపాల నిర్వాహకులు ప్రత్యేక పూజలతో గణనాథులను ప్రతిష్ఠించారు.

ఝరాసంగంలో

ఝరాసంగం: మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండల పరిధిలోని బొప్పన్‌పల్లి, బోరెగావ్, జీర్లపల్లి, కొల్లూర్, తుమ్మన్‌పల్లి, కుప్పానగర్ తదితర గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలోని మండపంలో గణనాథుడిని ప్రతిష్ఠించారు. అదే విధంగా హనుమాన్‌మందిర్, పురవీధుల్లో మండపాలను ఏర్పాటు చేసి వినాయకులను ప్రతిష్ఠించి అర్చకులచే ప్రత్యేక పూజలను చేయించారు. మండపాలను విద్యుత్ దీపాలు, పచ్చతోరణాలు, వివిధ రంగుల పూలతో అలంకరించారు. ఆయా కార్యక్రమాల్లో మండపాల నిర్వాహకులు అనీల్‌కుమార్, మల్లికార్జున్, సృజన్‌పాటిల్, శివశంకర్‌పాటిల్, నర్సింలు, శ్రీశైలం, దత్తు, అనిల్, పెంటప్ప పాల్గొన్నారు. మండలంలో 50గణనాధులను ప్రతిష్ఠించారు.

న్యాల్‌కల్‌లో

న్యాల్‌కల్: మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని పలు కాలనీల్లో మండపాలను ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్ఠించారు. సాయంత్రం అర్చకులు వేదమంత్రోచ్ఛారణలు చేసి స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు. మండలంలో 85వినాయకులను ప్రతిష్ఠించారు.

‘చదువుల్లో రాణిస్తే చక్కని జీవితం’

జహీరాబాద్‌టౌన్: చదువుల్లో రాణిస్తేనే తల్లిదండ్రులు, గురువులతో పాటు జన్మించిన ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని సీనియర్ సివిల్ జడ్జి ఎ.నీరజ అన్నారు. శనివారం మండల కేంద్రమైన మొగుడంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిధిలోని ధనసిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులకు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం విద్యాహక్కు చట్టం, ఉచిత నిర్బంధ విద్య తదితర అంశాల ద్వారా పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యనందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదివి మంచి స్థితికి చేరుకోవాలని ఆమె సూచించారు. విద్యాహక్కు చట్టంపై ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకోవాలన్నారు. 6-14 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందుబాటులో ఉందన్నారు. ఈ అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉంటే విద్యార్థి ఎంతో సౌకర్యవంతంగా విద్యాభ్యాసం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బస్వరాజ్, ఉపాధ్యాయులు రాజేందర్, మొగులయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



న్యాయవిజ్ఞాన సదస్సులో
మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎ.నీరజ

బాబుమియా కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వినతి

జహీరాబాద్‌టౌన్: జహీరాబాద్ మండలం దిడిగి గ్రామానికి చెందిన బాబుమియా ఇటీవల అధిక కరెంట్ బిల్లు వచ్చిందని గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని శనివారం ఆవాజ్ నాయకులు విద్యుత్ శాఖ ఏడీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబుమియా కుటుంబంలో పూర్తిగా నిరుపేద కుటుంబం కావడంతో వారిని ఆదుకోవల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

ఆయన మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నాయకులు ముజాహెద్, హర్షద్, సలీమ్, ఫహీం, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతిం భజే..



సంగారెడ్డిలోని చాణక్యపురికాలనీలో గణేశ్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ బస్వరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం



మెదక్‌లోని వీరహనుమాన్ కాలనీలో విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన విగ్రహం



ఆందోల్ మండలం రాల్పాడ్‌లో కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం



మెదక్‌లోని ఆటోనగర్‌లో మను ప్రజ్వల్ ఏర్పాటు చేసిన విగ్రహం



మెదక్ బ్రాహ్మణ వీధిలో సాయి సింధు ఏర్పాటు చేసిన విగ్రహం



చేగుంట మండలం పోతంశేట్‌పల్లిలో ఈఎస్ రెడ్డి ఆధ్వర్యంలో

వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని అంతటా గణేశుడి విగ్రహాలు ఏర్పాటయ్యాయి. వాడవాడల్లో గణనాథుడు విభిన్న రూపాల్లో కొలువయ్యాడు. అన్నిచోట్ల ఘనంగా పూజలు కొనసాగుతున్నాయి. ఈ సారి చాలా మంది ఇళ్లలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాల బదులు పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలను ఏర్పాటు చేశారు. అయితే మండపాల్లో మాత్రం పీవోపీ విగ్రహాలనే పెట్టారు. కొన్ని ప్రాంతాల్లో మండపాల్లో కూడా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం విశేషం.

- ఉమ్మడి జిల్లాలో వాడవాడల్లో కొలువైన విఘ్నేశ్వరుడు
- ఇళ్లల్లో మట్టి విగ్రహాలకే పూజలు
- వివిధ సంఘాల ఆధ్వర్యంలో రకరకాల ప్రతిమల ఏర్పాటు


దండాలయ్యా.. ఉండ్రాలయ్యా



జహీరాబాద్ నియోజకవర్గంలోని కుస్నూర్‌లో కరెన్సీ నోట్లతో అలంకరించిన గణేశుడి మండపం



మెదక్ జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటైన లంబోదరుడి విగ్రహం











మెదక్‌లో పంచముఖి గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటైన విగ్రహం, జహీరాబాద్‌లోని కేవీకేలో ఏర్పాటు చేసిన మట్టి, నవధాన్యాలతో తయారైన విగ్రహం, మెదక్ మండలం ర్యాలమడుగులో ఏర్పాటైన మట్టి వినాయకుడు, మెదక్ శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం











నారాయణఖేడ్‌లోని నెహ్రూనగర్‌లో, మార్వాడి గల్లీలో, నర్సాపూర్ సాయిబాబా ఆలయంలో, ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో, తూప్రాన్‌లోని బాపూజీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలు



సంగారెడ్డిలోని గంజిమైదానంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దంపతులు



సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురంలో ఏర్పాటు చేసిన ఆవుపేడ వినాయక విగ్రహ పూజల్లో పాల్గొన్న భక్తులు



సిద్దిపేటలోని దీకొండ మైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం



గజ్వేల్ నగరపంచాయతీ పరిధిలోని సంగుపల్లిలో మహంకాళీ కిషన్ గడ్డితో తయారు చేసిన 22అడుగుల చోటాభీమ్ ఆకృతిలోని ఏకదంతుడు



గజ్వేల్ శివాలయం వీధిలో గణపయ్యకు పూజలు నిర్వహిస్తున్న వైస్‌చైర్‌పర్సన్

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝూరియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

ఫైబర్ సిమెంట్ బోర్డులు

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.



లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18:7 (3) 14 : 15 (4) 17:8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4}y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) = $\frac{n(E)}{n(S)}$
P (getting a prize) = $\frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
